शाला सिद्धि

శాలాసిద్ధి

పాఠశాల ప్రమాణాలు మరియు మూల్యాంకన చట్రం















విద్య మా హక్కు

సర్వ శిక్షా అభియాన్

అందరూ చదవాలి-అందరూ ఎదగాలి

National University of Educational Planning and Administration

New Delhi


బాల సభ
SCIENCE LAB
....NEXT GENERATION LEADERS(in all fields)
GOVT. HIGH SCHOOL,
IBRAHIMPATNAM, R,R (DIST)

Rashtriya Madhyamik Siksha Abhijan

శాలాసిద్ధి

అభివృద్ధికై మూల్యాంకనం

పాఠశాల ప్రమాణాలు

మరియు మూల్యాంకన చట్రం

Unit on School Standards and Evaluation
National University of Educational Planning and Administration
New Delhi

విషయసూచిక

1.0 పాఠశాల ప్రమాణాలు, మూల్యాంకన జాతీయ కార్యక్రమం (NPSSE)

1.1 (NPSSE) ప్రధాన ఉద్దేశ్యాలు

1.2 భావనాత్మక మరియు అమలు ప్రణాళిక

2.0 పాఠశాల ప్రమాణాలు, మూల్యాంకన చట్రం (SSEF)

2.1 SSEF నిర్మాణం

2.2 ప్రధాన క్షేత్రాలు, కీలక ప్రమాణాలు

2.3 పాఠశా మూల్యాంకనం మరియు అభివృద్ధి ప్రక్రియ

3.0 ప్రధాన క్షేత్ర నిర్మాణం (Structure)

4.0 పాఠశాల మూల్యాంకనం (Approach)

4.1 మూల్యాంకనం మార్గదర్శకాలు

5.0 పాఠశాల మూల్యాంకనా డ్యాష్ బోర్డ్

6.0 రాష్ట్రాల వారీ నిర్దిష్టత, అనుకూలత, విషయీకరణ అనువాదము

7.0 వెబ్ పోర్టల్

8.0 ప్రధాన క్షేత్రాలు, కీలక ప్రమాణాలు (Key domains and core standards)

ప్రధాన క్షేత్రం-1 (Key domain-1)

పాఠశాల సమకూర్చుకోవలసిన వనరులు : అందుబాటు (Availabiltiy), తగు పరిమాణం (Adequacy), వినియోగత (Usability)

ప్రధాన క్షేత్రం-2 (Key domain-2)

బోధన – అభ్యసన మరియు మదింపు

ప్రధాన క్షేత్రం-3 (Key domain-3)

అభ్యాసకుల ప్రగతి, సాధన, అభివృద్ధి

ప్రధాన క్షేత్రం-4 (Key domain-4)

ఉపాధ్యాయుల పనితీరు, నిర్వహణ మరియు వృత్తిపర అభివృద్ధి

ప్రధాన క్షేత్రం-5 (Key domain-5)

పాఠశాల నాయకత్వం, నిర్వహణ

ప్రధాన క్షేత్రం-6 (Key domain-6)

సమ్మిళిత విద్య, ఆరోగ్యం, భద్రత

ప్రధాన క్షేత్రం-7 (Key domain-7)

ఉత్పాదక సామాజిక భాగస్వామ్యం

పాఠశాల ప్రమాణాలు,

మూల్యాంకన జాతీయ కార్యక్రమం (NPSSE)

(National Programme for School Standards and Evaluation)

"పాఠశాల స్థాయిలో ప్రమాణాలను మెరుగుపరచాల్సిన అవసరం దృష్ట్యా,
ప్రతి పాఠశాల తనకి సాధ్యమైన అత్యుత్తమ ఫలితాలు
సాధించడం కోసం నిరంతరం శ్రమించాలి. ఇటువంటి పరిస్థితులని కల్పించడానికి
దేశవ్యాప్తంగా పాఠశాల అభివృద్ధి కార్యక్రమాన్ని సిఫార్సు చేస్తున్నాము"
విద్యా కమిషన్, 1964-66

దార్శనికత

అన్ని పాఠశాలలు స్వీయాభివృద్ధికై తమని తాము నిరంతరం నిమగ్నులని చేసుకునే దిశగా ఒక సానుకూల అడుగు.

భారతీయ విద్యా వ్యవస్థలో పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభావవంతమైన పాఠశాలలు అవసరం. పాఠశాలలో చేపట్టే నాణ్యతా చర్యల లక్ష్యం పాఠశాల అభివృద్ధి. అందుకే, ఒక సమగ్ర, సంపూర్ణ మూల్యాంకన విధానాన్ని ఏర్పరచడం అవసరం.

కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ National University of Educational Planning and Adiministration (NUEPA) అధ్వర్యంలో NPSSE ని చేపట్టింది. ఈ కార్యక్రమం ప్రతి పాఠశాలను ఒక వ్యవస్థగా మూల్యాంకనం చేయడం. జవాబుదారీతనంతో, స్వంతంగా ముందడుగు వేసేటటువంటి సంస్కృతిని పెంపొందించడం కొరకు చేపట్టబడింది.

NPSSE పాఠశాల అభివృద్ధి అనే లక్ష్య సాధన కోసం పాఠశాల స్వీయ మూల్యాంకనాన్ని ఒక సాధనంగా చూస్తుంది. ఈ కార్యక్రమం పాఠశాల మూల్యాంకనానికై ఒక సుస్థిరమైన, వ్యవస్థీకృత విధానాన్ని ఏర్పరుస్తుంది. తద్వారా ఇది దేశంలోని అన్ని పాఠశాలలకు విస్తరిస్తుంది. అందుకోసం పాఠశాల విద్యా వ్యవస్థలోని భాగస్వాములందరిలో 'పాఠశాల మూల్యాంకనం – ఎందుకు ఏమిటి, ఎలా' అనే విషయంలో అవగాహన పెంచుతుంది.

ప్రస్తుతం గుజరాత్‌లో గుణోత్సవ్ పేరుతో, ఒడిషాలో సమీక్ష పేరుతో, కర్నాటకలోని (KSQAAC) పేరుతో నడుస్తున్న పాఠశాల మూల్యాంకన కార్యక్రమాల స్ఫూర్తితోనూ ఆచరణలపై అంతర్జాతీయ, జాతీయ పరిశోధనల ఆధారంగానూ రూపొందించబడింది.

NPSSE మార్గదర్శక సూత్రాలు :

- రాజ్యాంగ విలువలు, జాతీయ విద్యా విధానాలు, పాఠ్య ప్రణాళికా చట్రాలు, ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం (2009), సర్వ శిక్షా అభియాన్, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ వంటి జాతీయ పథకాలు ఆధారితం.
- మూల్యాంకనానికి పాఠశాలని ప్రమాణంగా తీసుకుంటూ అభ్యాసకులను కేంద్ర స్థానంలో నిలుపుతుంది.
- పాఠశాల మూల్యాంకనం అంచెలంచెలుగా పాఠశాల అభివృద్ధికి దారి తీసే నిరంతర ప్రక్రియ
- పాఠశాల విద్యా వ్యవస్థలో వివిధ స్థాయిలోని భాగస్వాములందరి సమిష్టి ప్రయత్నం – పాఠశాల మూల్యాంకనం.
- ప్రతి పాఠశాల తన పనితీరును అర్థం చేసుకుంటూ, నిరంతర స్వీయ అభివృద్ధి అనే ప్రయాణం చేసేలా సాధికారులను చేయడం.

NPSSE ముఖ్య ఉద్దేశ్యాలు


- భారతీయ పాఠశాలలలోని వైవిధ్యతకి అనుగుణంగా, పాఠశాల మూల్యాంకనానికై సాంకేతికంగా పటిష్టమైన భావనాత్మక చట్రం, పద్ధతి, సాధనాలను మరియు విధానాన్ని అభివృద్ధి చేయడం.
- పాఠశాల మూల్యాంకన చట్రాన్ని, ఆచరణలని రాష్ట్రాలన్నిటికీ అనుకూలంగా సందర్భీకరించడం కోసం ఒక వ్యవస్థని, మానవ వనరుల సమూహాన్ని ఏర్పరచడం.
- పాఠశాల మూల్యాంకనాన్ని వ్యవస్థీకరించడం కోసం పాఠశాలలు, సంస్థాగత సిబ్బంది యొక్క సామర్థ్యాన్ని పెంపొందించడం. తద్వారా సుస్థిర, నిరంతర పాఠశాల అభివృద్ధిని సాధించడం.
- పాఠశాలలకు ఉండే నిర్దిష్టమైన అవసరాలకు అనుగుణంగా స్పందించగల మూల్యాంకన నివేదికలను విశ్లేషించి సరియైన విధానాన్ని రూపొందించగల వ్యవస్థను తయారు చేయడం.

“పాఠశాల మూల్యాంకనం మార్గంగా పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా”

- ప్రతి పాఠశాల దాని పరిమాణము, సందర్భము, పరిస్థితులను బట్టి, విశిష్టమైనదే!
- పాఠశాలలు తప్పని సరిగా జాతీయ దార్శనికతను నిజమైన స్ఫూర్తితో ఆచరించాలి.
- పాఠశాల మూల్యాంకనం అనగా, ప్రతి పాఠశాలను, దాని పనితీరుని పరిపూర్ణంగా, నిరంతరం మూల్యాకనం చెయ్యడం.
- ప్రతి పాఠశాల తమ ప్రస్తుత ఆచరణలని విమర్శనాత్మకంగా విశ్లేషించుకుంటూ, తమ బలాలను, మెరుగుపరచుకోవడానికి సత్వర చర్యలు తీసుకోవలసి ఉంటుంది.
- వృత్తిపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో భాగస్వాములందరూ చురుకుగా పాల్గొనేటటువంటి సమిష్టి సంస్కృతిని పాఠశాల మూల్యాంకనం నిర్మిస్తుంది.
- ప్రతిస్పందనలను మరియు అనుభవాలను సమిష్టిగా పంచుకోవడం ద్వారా ఉపాధ్యాయులు మరియు బోధనాభ్యసన ప్రక్రియలని పాఠశాల మూల్యాంకనం బలోపేతం చేస్తుంది.
- అంతర్గత సమీక్ష విధానం ద్వారా మెరుగైన ప్రణాళికా రచనకు, సమర్థవంతమైన ఆచరణకు పాఠశాల మూల్యాంకనం దారి చూపుతుంది.
- సుస్థిరమైన పరిణామాలని ప్రోత్సహిస్తూ, మార్పుని పండుగలా జరుపుకునేలా పాఠశాల మూల్యాంకనం పాఠశాలను బలోపేతం చేస్తుంది.

1.2 భావనాత్మక మరియు ఆచరణాత్మక ప్రణాళిక NPSSE

NPSSE లక్ష్యాలను నిజ స్ఫూర్తితో ఆచరించడానికి, కొన్ని ముఖ్యమైన అంశాల పట్ల దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అవి–సాధనాల తయారీ, మానవ వనరుల సామర్థ్య నిర్మాణం, వ్యవస్థాగత యంత్రాంగం, పరిశోధనలు.


జాతీయ కార్యక్రమం పాఠశాల ప్రమాణాలను మరియు మూల్యాంకనం కార్యాచరణ ప్రణాళిక
జాతీయ
సమిష్టి ప్రయత్నం
రాష్ట్రీయ
పాఠశాల అభివృద్ధి కోసం మూల్యాంకనం
మూల్యాంకన ప్రమాణంగా పాఠశాల
విద్యార్థులను కేంద్ర స్థానంలో ఉంచడం.
స్వీయ మూల్యాంకనం
పాఠశాల, డైనందిన కార్యకలాపాలలో ఇమిడియున్న నిరంతర ప్రక్రియ
బాహ్య మూల్యాంకనం
విద్యాశాఖాధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర పౌర అధికారులు
ఆచరణాత్మక ప్రణాళిక
సామాగ్రి తయారీ
NPSSE కార్యక్రమ పత్రం
పాఠశాల ప్రమాణాలు మూల్యాంకన ఫ్రేమ్
స్వీయ మూల్యాంకన మార్గదర్శకాలు
బాహ్య మూల్యాంకన కరదీపిక
SSEF శిక్షణా మాన్యువల్
సామర్థ్య నిర్మాణం
పాఠశాల మొత్తంగా HM, ఉపాధ్యాయులు
మండల, జిల్లా విద్యాధికారులు
SCERT, SIEMAT, DIET ఫ్యాకల్టీ సిబ్బంది
వ్యవస్థాగత యంత్రాంగం
ప్రభుత్వ సంస్థలు, వృత్తి నిపుణులతో, కలిసి పని చేయడం.
పరిశోధన
సమర్థవంతమైన ఆచరణ కోసం సాక్ష్యాధారాలతో కూడిన పరిశోధన
వెబ్ పోర్టల్, మొబైల్ అప్లికేషన్ అభివృద్ధి

2.0 పాఠశాల ప్రమాణాలు, మూల్యాంకన చట్రము (School Standards and Evaluation Frame work)

పాఠశాల ప్రమాణాలు, మూల్యాంకన చట్రం పాఠశాల మూల్యాంకనం కోసం అభివృద్ధి పరచబడిన సమగ్ర సాధనం. ఇది పాఠశాలను ఒక పద్ధతి ప్రకారం తన పనితీరును మూల్యాంకనం చేసుకునేలా ప్రోత్సహిస్తుంది.

రాష్ట్ర స్థాయి, జిల్లా, మండల స్థాయి అధికారులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల సంఘాలు మొదలైన వారందరి భాగస్వామ్యంతో పాఠశాలల పని తీరును మెరుగు పరచడానికి SSEF రూపొందించబడింది. SSEF పాఠశాల అభివృద్ధి యొక్క ప్రతిస్థాయిలోనూ మార్గదర్శకత్వం వహిస్తుంది.

పాఠశాల ప్రమాణాలు, మూల్యాంకన చట్రం యొక్క ముఖ్యాంశాలు

- ప్రధాన క్షేత్రాలను ముఖ్య పనితీరుగా, ప్రతి ప్రధాన క్షేత్రం క్రింది కీలక ప్రమాణాలను మూల్యాంకనం, పురోగతికి సూచికలుగా గుర్తిస్తుంది.
- స్వీయ, బాహ్య మూల్యాంకనాలకు ఒక సమగ్ర సాధనంగా పనిచేస్తుంది.
- విభిన్నమైన పాఠశాలల అవసరాలకు అనుగుణంగా రాష్ట్రాలు సందర్భానుసారం మార్చుకునే అవకాశం కల్పిస్తుంది.
- పాఠశాల బాహ్య మూల్యాంకనం చేసేవారు తేలికగా ఉపయోగించగల్గిగేలా స్పష్టంగా, ఉంటుంది.
- మూల్యాంకన ప్రక్రియను సుసిర్థంగాను, పారదర్శకంగాను చేస్తుంది.

2.1 SSEF నిర్మాణం


SSEF పాఠశాల పనితీరును మూల్యాంకనం చేయుటకు అర్థవంతమైన లక్షణాలను ప్రధాన క్షేత్రాలుగా కలిగి ఉంటుంది. ప్రతి క్షేత్రంలోని అత్యంత ముఖ్యమైన అంశాలతో కూడిన “కీలక ప్రమాణాలు” (Core Standards) ఉంటాయి. ప్రతి ప్రధాన క్షేత్రము కొన్ని వరుస సోపానాలను కలిగి ఉంటుంది. అవి స్పందనాత్మక ప్రశ్నలు, వాస్తవ సమాచారం, కీలక ప్రమాణాలు (వివరణాత్మక సమాచారంతో), సాక్ష్యాధారాలు. ఇవన్నీ పాఠశాలలు పనితీరును స్థాయిని అంచనా వేసుకోవడానికి తోడ్పడుతాయి. ప్రతి ప్రధాన క్షేత్రం తరువాత ఒక ప్రతిస్పందన మాత్రిక (Response matrix) ఉంటుంది. దీనిలో వారి పాఠశాల పనితీరు గురించిన స్థాయిలను (Levels) నమోదు చేసుకోవచ్చు. ప్రతి పాఠశాల చక్కగా కూర్చిన మూల్యాంకనా నివేదికను School Evaluation Dash Boardలో నమోదు చేసుకోవలసి ఉంటుంది.

2.2 Key Domains and Core Standards

కీలక ప్రమాణం	వివరణ సూచిక
పాఠశాలకు అవసరమైన వనరులు-అందుబాటు అవసరము వినియోగము	• ఆట స్థలం, క్రీడా సామగ్రి పరికరాలు • తరగతి గదులు మరియు ఇతర గదులు • విద్యుత్తు మరియు ఎలక్ట్రానిక్ పరికరాలు • ప్రయోగశాల • కంప్యూటర్ • ర్యాంపు • మధ్యాహ్న భోజనం వంట గది, వంట పాత్రలు (పాఠశాల ఆవరణలో వంట చేయుచుండిన) • త్రాగునీరు • చేతులు, శుభ్రం చేయు సదుపాయం • మరుగుదొడ్లు
బోధనభ్యసన మరియు మదింపు	• ఉపాధ్యాయుల కల విద్యార్థులపై అవగాహన • విషయ మరియు బోధనా విధానాలపై ఉపాధ్యాయుల పరిజ్ఞానము • విషయ మరియు బోధనా విధానాలపై ఉపాధ్యాయులు • బోధనా ప్రణాళిక • అభ్యసన వాతావరణ సౌలభ్యత • బోధనాభ్యసన ప్రక్రియ • తరగతి నిర్వహణ • విద్యార్థుల మదింపు • బోధనభ్యసన వనరుల వినియోగం • ఉపాధ్యాయుల స్వయం బోధనాభ్యసన ప్రక్రియలపై వారి ప్రతిస్పందనలు
విద్యార్థుల ప్రగతి, సాధన మరియు అభివృద్ధి	• విద్యార్థుల హాజరు • విద్యార్థుల భాగస్వామ్యం మరియు పాల్గొనడం • విద్యార్థుల ప్రగతి • విద్యార్థుల వ్యక్తిగత మరియు సాంఘికాభివృద్ధి • విద్యార్థుల సాధన

కీలక ప్రమాణం	వివరణ సూచిక
ఉపాధ్యాయులు పనితీరు మరియు వృత్తిపర అభివృద్ధి నిర్వహణ	• నూతన ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ • ఉపాధ్యాయుల హాజరు • బాధ్యతలను అప్పగించడం మరియు పనితీరు లక్ష్యాలను నిర్దేశించడం • మారుతున్న విద్యా ప్రణాళికకు అనుగుణంగా ఉపాధ్యాయుల సంసిద్ధత • ఉపాధ్యాయుల పనితీరుపై పర్యవేక్షణ • ఉపాధ్యాయుని వృత్తిపర అభివృద్ధి
పాఠశాల నాయకత్వం మరియు నిర్వహణ	• దృక్పథాన్ని నిర్మించుకొని దిశా నిర్దేశనం చేయడం • మార్పుకీ, అభివృద్ధికి నాయకత్వం వహించడం • బోధనాభ్యసన కార్యక్రమానికి నాయకత్వం వహించడం • పాఠశాల నిర్వహణకు నాయకత్వం వహించడం
వీలీన విద్య, ఆరోగ్యం మరియు భద్రత	• వీలిన సంస్కృతి • ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను వీలినత (సి.డబ్ల్యూ.ఎస్.ఎన్) • భౌతిక పరమైన భద్రత • మానసిక భద్రత • ఆరోగ్యం మరియు పరిశుభ్రత
ఉపయుక్తమైన సామాజిక భాగస్వామ్యం	• ఎస్.ఎమ్.సి/ఎస్.ఎమ్.డి.సిల ఏర్పాటు, నిర్వహణ • పాఠశాల అభివృద్ధిలో పాత్ర • బడి – సమాజం బంధం • అభ్యసనం వనరుగా సమాజం • సమాజాన్ని సాధికారికం చేయడం

2.3 School Evaluation and Improvement Process



3.0 ప్రధాన క్షేత్రం–నిర్మాణం

ప్రధాన క్షేత్రం గురించి

ప్రతి ప్రధాన క్షేత్రం ఉపోద్ఘాతంతో మొదలౌవుతుంది. నిర్దిష్ట పనితీరు అంశాలను, ప్రధాన క్షేత్రాల ప్రాముఖ్యతని వివరిస్తుంది.

ప్రతి ప్రధాన క్షేత్రం, ఒక క్రమ పద్ధతిలో నిర్మించబడి ఉంటుంది. దీనిలో స్పందనాత్మక ప్రశ్నలు (Reflective Prompts), వాస్తవ సమాచారం, (Factual Information) కీలక ప్రమాణాలు, (Core Standards) వివరణ సూచిక, (Discriptors) సాక్ష్యాధారాలు (Supportive Evidences) వంటి సోపానాలు ఉంటాయి. వీటి సహాయంతో స్వీయ, బాహ్య మూల్యాంకనాన్ని నిర్వహించవచ్చును. వాటితో పాటు ప్రతి ప్రధాన క్షేత్రం చివర ఒక ప్రతి స్పందన మాత్రిక (Response matrix)లో పాఠశాల పనితీరు గురించిన తమ నిర్దిష్ట అభిప్రాయాలను నమోదు చేయవలసి ఉంటుంది.

స్పందనాత్మక ప్రశ్నలు (Reflective Prompts) :

ప్రతి ప్రధాన క్షేత్రం ముందు, దానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలతో కొన్ని ప్రశ్నలుంటాయి. పాఠశాలలో భాగస్వాములందరూ సమిష్టిగా చర్చించుకుని స్వీయ మూల్యాంకనం చేసుకోవడానికి ఉపయోగపడతాయి.

వాస్తవ సమాచారం (Factual Information) :

ఒక ప్రధాన క్షేత్రం సంబంధించిన పాఠశాల స్థితిలోని అంశాల్ని సేకరించడానికి ఉపయోగపడే ప్రశ్నలు దీనిలో ఉంటాయి. ఇవి సాంఖ్యక దత్తాంశ రూపంలోగాని సంక్షిప్త ప్రతిస్పందన రూపంలో గాని ఉంటాయి. ఇలా సేకరించే సమాచారం ఇతర కీలక ప్రమాణాల ద్వారా లభ్యం కాదు. కాబట్టి ఇది మూల్యాంకనానికి తగిన పరిపుష్టినిస్తుంది. పాఠశాల తన వద్ద గల సమాచారాన్నీ, గతంలో ఇతరత్రా సేకరించిన సమాచారాన్నీ ఉపయోగించుకోవచ్చు.

కీలక ప్రమాణాలు (Core Standards) :

ప్రతి ప్రధాన క్షేత్రం క్రింద గల కీలక ప్రమాణాలు ఆక్షేత్రానికి సంబంధించిన ముఖ్య పార్శ్వాల్ని స్పృశిస్తాయి. ఇవి నాణ్యతను ప్రమాణాలను, కొలువ దగిన అంచనాలను ప్రతిపాదిస్తాయి మరియు పాఠశాల మూల్యాంకనానికి మూలాధారంగా ఉంటాయి. ఇవి స్థాయిలలో ఆశించదగిన ప్రదర్శనను మూడు స్థాయిలలో నిర్ధారిస్తుంది.

కీలక ప్రమాణాల వివరణ సూచికలు (Descriptors for Core Standards) :

వివరణ సూచికలు అనేవి కీలక ప్రమాణాల సాధనను నిర్వహించే సంపూర్ణ వాక్యాలు. అవి ప్రతిస్థాయిలో కీలక ప్రమాణాల పరిధిని తెలుపుతాయి. ఈ వివరణ సూచికలు స్వభావ రీత్యా సూచనాత్మకంగా ఉండి కీలక ప్రమాణాల సంతుష్టికి వివిధ స్థాయిలో దోహదపడతాయి. ఇవి మూడు స్థాయిలలో క్రమానుగతంగా వ్రాయబడి ఉంటాయి. ఇవి ఒక నిర్దిష్ట స్థాయిలో పాఠశాల అభివృద్ధికి మరియు ఉన్నత స్థాయి ఆశయానికి తోడ్పడతాయి. ఇవి క్రమానుగత వివరణ సూచికలు కావడం వలన, పాఠశాల నిమ్న స్థాయి అవసరాలను కూడా తీర్చగలుగుతాయి. ఉదాహరణకు, మూడవ స్థాయి కీలక ప్రమాణాలు కలిగిన పాఠశాల మొదటి మరియు రెండవ స్థాయి, నిర్దేశిత కీలక ప్రమాణాలను సాధిస్తుంది.

సాక్ష్యాధారాలు (Source of Evidence) :

సాక్ష్యం ఒక పాఠశాలను స్థాయిలో ఉంచుటకు తీర్పునిస్తుంది. ఒక పాఠశాల సరియైన సాక్ష్యాధారాలతో ఆ స్థాయిలో ఉండుటను కీలక ప్రమాణాల అనుగుణంగా సమర్థించుకోవాలి. ఒక పాఠశాల తన స్థాయికి సంబంధించిన కీలక ప్రమాణాల జాబితా నుండి ఏదొక అంశాన్ని తీసుకొని తన స్థాయిని సమర్థించుకోవాలి. పాఠశాల ప్రత్యామ్నాయ సాక్ష్యాధారాలను కూడా వినియోగించుకోవచ్చును. వ్రాత పూర్వక అంశాలు, ఫోటోలు, సాంఖ్యక దత్తాంశాలు, దృశ్య – శ్రవణ సామగ్రి కూడా సాక్ష్యాధారాలుగా వాడుకోవచ్చును. పాఠశాల యు-డైస్ రిపోర్టు కూడా సాక్ష్యంగా తీసుకొనవచ్చును. పాఠశాల యాజమాన్య కమిటీ సూచనలు, తల్లితండ్రుల సూచనలు అభ్యాసకుల స్వరం రికార్డు చేసే తరగతి గది పరిశీలన కూడా సాక్ష్యాధారాలుగా పరిగణించవచ్చును. సాక్ష్యాధారాలను క్రింది విధంగా వర్గీకరించవచ్చును.

- నిర్దేశిక సాక్ష్యాధారాలు : ప్రభుత్వ ఆదేశాలు, నిబంధనలు, రిజిష్టర్లు మొదలగునవి.
- సహాయక సాక్ష్యాధారాలు : పాఠశాలలో అందుబాటులోని రికార్డులు
- సృష్టించదగిన సాక్ష్యాధారాలు : పాఠశాల సృష్టించదగిన ఏ ఇతర సాక్ష్యాధారాలైనా

ప్రతిస్పందన మాత్రిక (Reference Matrix) :

ప్రతి ప్రధాన క్షేత్రానికీ ఒక ప్రతిస్పందన మాత్రిక ఉంటుంది. పాఠశాల ప్రతి కీలక ప్రమాణానికి ప్రతిస్పందన మాత్రికను ఉపయోగిస్తుంది. పాఠశాల వివరణ సూచికల ఆధారంగా, తన భాగస్వాముల సమిష్టి నిర్ణయంతో ప్రతిస్పందనను రూపొందిస్తుంది. ప్రతి కీలక ప్రమాణానికీ పాఠశాల ఒక స్థాయి (Level) ను ఎంపిక చేసుకోవలసి ఉంటుంది.


ప్రతిస్పందన మాత్రిక అనేది ప్రతి ప్రధాన క్షేత్రానికి పాఠశాల యొక్క ప్రస్తుత స్థాయి యొక్క పూర్తి స్వరూపాన్ని తెలిపే పట్టిక. మూల్యాంకన ప్రక్రియ చివర్లో పాఠశాల ఇటువంటి ప్రతిస్పందన మాత్రికలు ఏడింటిని పూరించవలసి ఉంటుంది.

నవకల్పనలు (Innovations) :

ప్రతి క్షేత్రం పాఠశాలకు పరిశోధనాత్మక అభ్యాసాల్ని నమోదు చేయడానికి అవకాశం కల్పిస్తుంది. పాఠశాల యొక్క ఏవైనా వినూత్న బలాలు కీలక ప్రమాణాల్లోనూ వాటి సూచికల్లోనూ రాలేదు అంటే అది ఆ పాఠశాల యొక్క ప్రత్యేకతను సూచిస్తుంది. ఈ చట్రంలో లేని ఆవిష్కరణల్నీ ఆ పాఠశాల అభ్యసిస్తోందని ప్రశంసల్నీ అందుకుంటుంది.

అభివృద్ధికై ప్రణాళిక రూపొందించడం (Planning for improvement) :

ప్రతిస్పందన మాత్రికలను ఉపయోగించి పాఠశాల స్థాయి (I, II లేక III) ను నిర్ధారించవలసి ఉంటుంది. ఈ స్థాయిలను పెంపొందించుకోవడానికి పాఠశాల అభివృద్ధి చేసుకోవాల్సిన అంశాలను గుర్తిస్తుంది. దీని కోసం పాఠశాల సమిష్టిగా కొన్ని అంశాలను గుర్తించి ప్రాధాన్యం లేని అంశాలను వదిలేస్తుంది. అప్పుడు ప్రాధాన్యతా క్రమాలను (తక్కువ, మధ్యమ, ఎక్కువ) టిక్ (✓) ద్వారా గుర్తించాలి. ఈ ప్రాధాన్యతా క్రమాల ప్రకారం పాఠశాల దశల వారీగా ఆయా అంశాలను అభివృద్ధి చేసుకుంటుంది. తక్షణ అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమాలు ఉంటాయి. అప్పుడు పాఠశాల ఒక ప్రాథమిక ప్రణాళికను రూపొందించుకుంటుంది. ఎంపిక చేసిన ప్రతి అభివృద్ధి అంశానికి చేపట్టవలసిన చర్యలను రూపొందించుకుంటుంది. అన్ని కీలక ప్రమాణాలకు పాఠశాల ఒకేసారి చర్యలు తీసుకోవలసిన అవసరం లేదు. దీని కోసం పాఠశాల 1, 2, 3 సం।। (Y-1, Y-2 లేక Y-3) కి ఎదురుగా టిక్ (✓) చేయవలసి ఉంటుంది. ఇది పాఠశాల తన ప్రతిస్పందన మాత్రికలో ఎంపిక చేసుకున్న చాయిస్‌లపై ఆధారపడి ఉంటుంది.


About the Key Domain
Highlights the importance of the key domain
Reflective Prompts
They are broad-based questions that set the school to introspect and deliberate upon collectively, before attempting to evaluate itself against each key domain
Factual Information
Factual information is a set of questions or data points which capture the school's overall status in a particular key domain
Core Standards
These formulate measurable expectations setting benchmarks for quality and provide a common basis for school evaluation
Descriptors
Descriptors are complete statements that define the extent of fulfillment of a core standard at each level
Sources of Evidence
Evidence helps a school to support its judgment of placing itself at a particular level
Innovation (s)
Each domain provides an opportunity for the school to record innovative practices, if any and/or strengths of the school, hitherto not covered in the core standards and their descriptors
Response Matrix
The response matrix should be used by a school to record its response against each core standard
Planning for Improvement
The school can use the Response Matrix to identify its areas of improvement. For this to be truly useful the school can collectively select some areas that it wishes to work on and leave out some areas depending on its current limitations


4.0 పాఠశాల మూల్యాంకనకై ఆచరించే పద్ధతి :

పాఠశాల యొక్క స్వీయ మరియు బాహ్య మూల్యాంకనానికి ఎస్.ఎస్.సి చట్రం ఒక వ్యూహాత్మక సాధనం. పాఠశాల మూల్యాంకనా ప్రక్రియకి స్వీయ మూల్యాంకనం కేంద్ర బిందువు వంటిది. ఇది పాఠశాల యొక్క అభివృద్ధికి ప్రాధమ్యాంశాలను గుర్తించడంలోను పాఠశాల యొక్క పూర్తి ప్రదర్శనకై సాధారణ అవగాహన కల్పించడంలోను, పాఠశాల భాగస్వాములకు తోడ్పడుతుంది. బాహ్య మూల్యాంకనం అనేది స్వీయ మూల్యాంకనాన్ని బలోపేతం చేస్తుంది.

	స్వీయ మూల్యాంకనం	బాహ్య మూల్యాంకనం
ఏమిటి?	ఒక నిరంతర, చక్రీయ ప్రక్రియ	ఇది స్వీయ మూల్యాంకనానికి జతగా పాఠశాల ప్రదర్శనను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి ఉపయోగపడ్తుంది.
ఎవరు	ఎస్.ఎమ్.సి, ఎస్.ఎమ్.డి.సిలతో పాటు అందరు భాగస్వాములు పాల్గొంటారు.	దీనిలో పాఠశాల బయటి వారు అంటే విద్యాధికారులు, నర్కాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఇతర శాఖల అధికారులు పాల్గొంటారు.
ఎలా	అందరు భాగస్వాముల్ని సంసిద్ధుల్ని చేయడం, సాక్ష్యాధారాల్ని సేకరించడం, విశ్లేషించడం, ప్రతిస్పందన మాత్రికలో అభిప్రాయం నమోదు చేయడం, పాఠశాల మూల్యాంకనా డ్యాష్ బోర్డు తయారు చేయడం.	విమర్శనాత్మక మిత్రులా మూల్యాంకకులు వ్యవహరిస్తారు. వీరు స్వీయ మూల్యాంకనా పత్రాల్ని విశ్లేషిస్తారు. సమీక్షిస్తారు. భాగస్వాముల నుండి అదనపు సమాచారం కోరతారు. అభివృద్ధికి ప్రాధమ్యాంశాలకు మద్దతిస్తారు.
ఎప్పుడు	విద్యా సంవత్సరమంతా చేపడతారు. ని విద్యా సంవత్సరం చివర పూరిస్తారు.	సంవత్సరంలో రెండుసార్లు చేపడతారు.

4.0 పాఠశాల మూల్యాంకనానికి మార్గదర్శకాలు :

మార్గదర్శకాలు ఒక క్రమ పద్ధతిలో ఉండాలి. ప్రతిస్పందన మాత్రికలో తమ అభిప్రాయాల్ని ఎక్కువ ఖచ్చితత్వంతో నమోదు చేయగలిగేలా పాఠశాలకు బాహ్య మూల్యాంకకులకు మార్గదర్శకాలుండాలి.



5.0 పాఠశాల మూల్యాంకనా డ్యాష్ బోర్డు

ప్రతి పాఠశాల సమీకృత స్వీయ మూల్యాంకన నివేదికను ప్రధాన క్షేత్రాల్లోనూ, అన్ని కీలక ప్రమాణాల్లోనూ, అభివృద్ధి కోసం చేపట్టే చర్యల్లోనూ ఉపయోగించడానికి పాఠశాల మూల్యాంకనా డ్యాష్ బోర్డు దోహదం చేస్తుంది. దీనిలో 3 భాగాలుంటాయి.

(1) అభ్యాసకుల మరియు బోధకుల గురించి ప్రాథమిక సమాచారం

(2) పాఠశాల మూల్యాంకన సంయుక్త మాత్రిక (School Evaluation Composite matrix)

(3) నిరంతర పాఠశాల అభివృద్ధి ప్రణాళికకై చర్య (Action for Continuous School Improvement Plan - AICP)

డ్యాష్ బోర్డులో బాహ్య మూల్యాంకనా నివేదికకు కూడా అవకాశం ఉంది. 'ఆన్‌లైన్'లో www.shalasiddhi.nuepa.org వెబ్‌సైట్‌లో లభిస్తుంది. ప్రతి పాఠశాల తన స్వీయ మూల్యాంకనా నివేదికను దీనిలో 'ఇంటరాక్టివ్' రూపంలో పొందుపరచాలి. ఇదే పోర్టల్‌ను బాహ్య మూల్యాంకకులు తమ నివేదికకు కూడా వినియోగిస్తారు. ఒక పాఠశాల యొక్క స్వీయ, బాహ్య మూల్యాంకనాల సమీకృత నివేదకను వెబ్ పోర్టల్ ఇస్తుంది.

పాఠశాల మూల్యాంకనా డ్యాష్ బోర్డు పాఠశాల మూల్యాంకనా నివేదికను పరిశీలించడానికి విశ్లేషించడానికి ఉపయోగపడ్తుంది. ఇది బ్లాక్ స్థాయిలోను జిల్లా స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ పాఠశాల అభివృద్ధికి మద్దతు నివ్వడంలో తోడ్పడుతుంది. సంవత్సరాలుగా తమ ప్రగతిని సమీక్షించుకోవడానికి పాఠశాలలకు ఉపయోగపడ్తుంది. నిరంతరాభివృద్ధికి తీసుకోవలసిన తదుపరి చర్యలతో ఉపయోగపడ్తుంది. బ్లాక్, జిల్లా రాష్ట్ర స్థాయిల్లో సమీకృతం చేసిన సమాచారం. వివిధ స్థాయిల్లో విధానపరమైన నిర్ణయాలు గైకొనడంలో సహాయపడుతుంది.

6.0 రాష్ట్రాల వారీ నిర్దిష్టత, అనుకూలత, విషయీకరణ, అనువాదము

ఆయా రాష్ట్రాలు పాఠశాల మూల్యాంకనాన్ని సంస్థాగతం చేయడానికి ఎస్.ఎస్.ఇ.ఎఫ్ విశాలమైన మార్గదర్శకాలు అందజేస్తుంది. రాష్ట్రాల సామాజిక. సాంస్కృతిక స్థాయిని బట్టి రాష్ట్రాల ప్రత్యేక విధానాలను బట్టి రాష్ట్రాలను స్థానికంగా అనుకూలత ప్రదర్శించేలా ప్రోత్సహిస్తుంది. ఈ చట్రం నిర్దిష్టత, అనుకూలత, విషయీకరణ మరియు అనువాదాలతో రాష్ట్రాలకు ప్రత్యేక భాషలో అనువైనదిగా ఉంటుంది.

7.0 వెబ్‌పోర్టల్

NPSSE అంకితభావం గల ఇంటరాక్టివ్ వెబ్‌పోర్టల్‌ని రూపొందించింది. ఈ వెబ్‌పోర్టల్‌లో ఈ కార్యక్రమానికి సంబంధించిన పత్రాలన్నింటినీ కలిగి ఉంటుంది. వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ప్రతి పాఠశాల తన స్వీయ మూల్యాంకన నివేదికను ఇంటరాక్టివ్ వేదిక ద్వారా ఈ పోర్టల్‌లో సబ్‌మిట్ చేయవచ్చు. బాహ్య మూల్యాంకకులు కూడా వారి మూల్యాంకనా నివేదికను దీనిలో పొందుపరుస్తారు. ఏకీకృత నివేదికను వెబ్‌పోర్టల్ అందజేస్తుంది.

ప్రతి పాఠశాల లాగిన్ ఐడిని (తమ యు-డైస్ కోడ్) సృష్టించుకోవాలి. ఓ పాస్ వర్డ్ ఏర్పరుచుకోవాలి. అదే విధంగా మండలాలు, జిల్లాలు, రాష్ట్రాలు వారి వారి లాగిన్ ఐ.డిలు ఏర్పరుచుకుంటారు. ఈ వెబ్ పోర్టల్ విశిష్టత ఏమిటంటే పాఠశాల మూల్యాంకనా నివేదికను తల్లిదండ్రులు, సమాజం చదివి పరిపుష్టిని అందజేసే సౌలభ్యం దీంట్లో ఉంది.

భాగస్వాములందర ఈ వెబ్ పోర్టల్‌ను ఇలా ఉపయోగించుకోవచ్చు.

- పాఠశాల తన యు – డైస్ కోడ్‌ని లాగిన్ కోడ్‌గా వాడి, పాస్ వర్డ్ ఏర్పరుచుకుంటుంది.
- పాఠశాల స్వీయ మూల్యాంకన సమాచారం, అభివృద్ధికి చర్యలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తుంది.
- స్వీయ మూల్యాంకన సమాచారాన్ని Final submit చేస్తే పాఠశాల మూల్యాంకనా నివేదిక వస్తుంది.

2. బాహ్య మూల్యాంకకులు

- సంబంధిత పాఠశాలలకు లాగిన్ ఐడి, పాస్‌వర్డ్‌లను ఏర్పరచడం.
- సంబందిత పాఠశాల యొక్క స్వీయ మూల్యాంకనా నివేదికను చూడగల్గడం.
- సంబంధిత పాఠశాల యొక్క బాహ్య మూల్యాంకన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేసి బాహ్య మూల్యాంకనా నివేదికను పొందడం.

3. ఏకీకృత పాఠశాల మూల్యాంకనా నివేదిక

- స్వీయ మరియు బాహ్య మూల్యాంకనల ఏకీకృత మూల్యాంకనా నివేదిక ఆన్‌లైన్‌లో రావడం.

4. మండల, జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలు

- మండల, జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిల్లో లాగిన్ కోడ్‌లు.

పాస్‌వర్డ్‌లు సృష్టించుకోవడం

- ప్రతి పాఠశాల మూల్యాంకన నివేదికను వివిధ స్థాయిల్లో చూడడం, పర్యవేక్షించడం.
- వివిధ స్థాయిల్లో పాఠశాలల ప్రదర్శనను మూల్యాంకనాన్ని విశ్లేషించడం.

ప్రధానక్షేత్రం - 1



పాఠశాలకు అవసరమైన వనరులు-అందుబాటు అవసరము వినియోగము

ప్రధానక్షేత్రం - 1

పాఠశాలకు అవసరమైన వనరుల అందుబాటు (Availability), తగు పరిమాణంలో (Adequacy అందుబాటు వినియోగము (Usability)

ఈ ప్రధానక్షేత్రం గురించి :

పాఠశాల ప్రభావంతంగా పనిచేయడానికి వనరులు ఎంతో కీలకమైనవి. అవి భౌతిక వనరులు, మానవ వనరులు, ఆర్థిక వనరులు, వస్తు సామగ్రి మొదలగునవి. ప్రతి పాఠశాలలో విద్యార్థులు సౌకర్యవంతంగా, భద్రంగా, ఒత్తిడికి లోను కాకుండా అభ్యసించే పరిసరాలు మరియు వనరులు చాలా అవసరం. పాఠశాల వనరుల ముఖ్య లక్షణం – అందుబాటు, సమర్థత **(efficiency).** అందుబాటు అనగా పాఠశాల యొక్క ముఖ్యమైన మరియు భద్రతాపరమైన వనరులు భాగస్వామ్యందరికీ అందుబాటులో ఉండడం, అందుబాటులో ఉన్న వనరులన్నింటినీ గరిష్టంగా వినియోగించడమే సమర్థత. కావున పాఠశాలలో ఉన్న వనరులన్నింటినీ వినియోగించడం ద్వారా విద్యార్థుల అభ్యసనం ప్రోత్సహకార వాతావరణంలో భద్రత, ఆరోగ్యం మరియు పరిశుభ్రతల పరంగా ఉన్నత ప్రమాణాలు చేరుకోవచ్చు.

స్పందనాత్మక ప్రశ్నలు (Reflective Prompts)

ప్రశ్న 1: పాఠశాలకు అవసరమైన వనరులు అందుబాటులో ఉన్నాయా? అవి తగిన మోతాదులలో ఉన్నాయా?

ప్రశ్న 2: పాఠశాలలో అందుబాటులో ఉన్న వనరుల నాణ్యత ఎలా ఉంది? వాటి ఉపయోగం ఏ మేరకు ఉంది?

ప్రశ్న 3: సైబర్ భద్రత కొరకు పాఠశాలలో ఎలాంటి పద్ధతులు అనుసరిస్తున్నారు?

వాస్తవ సమాచారం (Factual Information)

1. పాఠశాల విస్తీర్ణము (చ.మీ॥లలో)
2. ఆటస్థల విస్తీర్ణం (చ.మీలలో) (ఆట స్థలం ఉంటే)
3. పాఠశాలకు ఆట స్థలం లేనట్లైతే అందుబాటులో ఉన్న ఖాళీ స్థలం (చ.మీలలో)
4. బోధిస్తున్న తరగతులు : _____ నుండి _____ వరకు
5. నమోదైన మొత్తం విద్యార్థుల సంఖ్య (సెప్టెంబర్ 30 నాటికి)

   1) ప్రాథమిక తరగతులు ఎ. బాలురు _____ బి. బాలికలు _____

   2) ప్రాథమికోన్నత తరగతులు ఎ. బాలురు _____ బి. బాలికలు _____

   3) ఉన్నత పాఠశాల తరగతులు ఎ. బాలురు _____ బి. బాలికలు _____

6. పాఠశాల భవన స్థితి

   ఎ. బాగుంది ☐ బి. కొద్దిపాటి మరమ్మత్తులు అవసరం ☐

   సి. భారీ మరమ్మత్తులు అవసరం ☐ డి. భవనం లేదు ☐

7. క్రీడలు / ఆటలు, కళావిద్య, పని అనుభవం, మరియు ఇతర సహ పాఠ్యాంశాల జాబితా మరియు వాటి నిర్వహణకు అందుబాటులో ఉన్న సామగ్రి / పరికరాల జాబితా రాయండి.

8. ఎ. పాఠశాలలోని తరగతి గదుల సంఖ్య : _____

బి. సర్వ శిక్షా అభియాన్ / రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ నిబంధనల ప్రకారం విద్యార్థులకు సరిపడునంత విశాలంగా ఉన్న తరగతి గదుల సంఖ్య ☐

9. విద్యార్థులు చాపలు / నేలల పై కూర్చుంటున్న తరగతి గదుల సంఖ్య : ____

10. విద్యార్థులు బెంచీలు / కుర్చీల (డెస్కులతో కూడిన) పై కూర్చుంటున్న తరగతి గదుల సంఖ్య ____

11. ప్రస్తుత మున్న బెంచీలు / కుర్చీలు / సరిపడు సంఖ్యలో లేనట్లైతే ఇంకా ఎంత మంది విద్యార్థులకు అవసరం . ____

12. అందుబాటులో ఉన్న ఇతర గదుల సంఖ్య

ఎ. ప్రధానోపాధ్యాయులు ☐ బి. సిబ్బంది ☐

సి. బాలికలు ☐ ఇతరములు (వివరములు రాయండి). _____

13. గ్రంథాలయానికి ప్రత్యేక గది ఉందా

ఉంది ☐ లేదు ☐ ఉంటే, విస్తీర్ణం (చ।మీ।లో) _____

14. గ్రంథాలయంలో ఎంత మంది విద్యార్థులు ఒకేసారి కూర్చొని చదువ గలిగే అవకాశం ఉంది. ____

15. గ్రంథాలయ నిర్వాహకులు

ఎ. పూర్తి స్థాయి గ్రంథాలయ పాలకులు ☐ బి. ఉపాధ్యాయులు ☐

సి. ప్రధానోపాధ్యాయులు ☐ డి. ఇతర ఏర్పాట్లు ఏదైనా _____

16. పాఠశాల చందాదారుగా చేరిన పత్రికల సంఖ్య

ఎ. నిఘంటువులు మరియు ఎన్ సై క్లోపీడియాలు ☐

బి. దిన పత్రికలు ☐

సి. మేగజైన్‌లు ☐

డి. ఇతర సంప్రదింపు పుస్తకాలు ☐

17. ప్రతి వంద మంది విద్యార్థులకు, అందుబాటులో ఉన్న పుస్తకాల సంఖ్య (నిఘంటువులు మరియు ఎన్ సైక్లోపీడియలు మినహాయించి) _____

18. పాఠశాల ప్రయోగశాల వివరాలు

ఎ. సమీకృత (integrated) విజ్ఞానశాస్త్ర ప్రయోగశాల ☐

బి. వివిధ ప్రయోగాల అవసరాల కోసం ప్రత్యేక ప్రయోగశాలలు ☐

సి. ప్రయోగశాల పరికరాలను ఒక అల్మైరా లేక ఒక మూలలో ఉంచబడింది. ☐

డి. ప్రయోగ నిర్వహణకు పరికరాలు లేవు. ☐

19. క్రింది వాటి కొరకు పాఠశాలలో ఉన్న మొత్తం కంప్యూటర్ల సంఖ్య

ఎ. బోధనాభ్యసన ప్రక్రియలు ☐ బి. పరిపాలన ☐

సి. గ్రంథాలయం ☐ డి. కంప్యూటర్లు లేవు ☐

20. పాఠశాలలో ఉన్న ఇంటర్‌నెట్ సౌకర్యం వినియోగించేవారు.

ఎ. ప్రధానోపాధ్యాయులు మాత్రమే ☐ బి. ఉపాధ్యాయులు మాత్రమే ☐

సి. విద్యార్థులు ☐ డి. ఇంటర్నెట్ సౌకర్యం లేదు ☐

21. పాఠశాలలో ఉన్న ఇతర పరికరాలు

ఎ. రేడియో ☐ బి. టెలివిజన్ (టి.వి) ☐

సి. సి.డి /డి.వి.డి ప్లేయర్ ☐ డి. ఎల్.సి.డి ప్రొజెక్టర్ ☐

ఇ. జనరేటర్ ఎఫ్. ఇతరములు _____

22. ఉపయోగించడానికి వీలుగా ఉన్న మరుగు దొడ్ల సంఖ్య

ఎ. బాలుర మరుగుదొడ్లు ☐ బి. బాలికల మరుగుదొడ్లు ☐

సి. CwSN పిల్లల మరుగుదొడ్లు ☐ డి. బాలుర మూత్రశాలలు ☐

ఇ. ఒకే ఒక మరుగుదొడ్డి ☐ ఎఫ్. మరుగుదొడ్లు లేవు ☐

23. విద్యార్థుల సంఖ్య మరియు అందుబాటులో ఉన్న కుళాయిల /నల్లా (ట్యాప్స్) నిష్పత్తి

ఎ. చేతులు కడుక్కోవడానికి ☐ బి. త్రాగు నీరు ☐

24. త్రాగు నీటి వనరు

ఎ. బోరు బావి / చేతి పంపు ☐ బి. ఇతర వనరుల నుండి నల్లా ద్వారా సరఫరా ☐

సి. ఇతరములు (రాయండి). _____

25. పాఠశాలలో నీటి శుద్ధి కొరకు అందుబాటులో ఉన్న ప్రక్రియ

ఎ. వేడి చేయడం ☐ బి. క్లోరినేషన్ ☐

సి. ఫిల్ట్రేషన్ ☐ డి. ఏ సదుపాయం లేదు ☐

ఇ. ఇతరములు ☐

26. చేతుల శుభ్రతకు అందుబాటులో ఉన్న వనరులు ☐

ఎ. కుళాయిలు (నల్లాలు) ☐ బి. బకెట్లు, మగ్గు

సి. సదుపాయం లేదు ☐ డి. ఇతరములు (రాయండి). _____

27. ఎ. నీటిని ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నిల్వ చేస్తున్నారా? అవును ☐ కాదు ☐

బి. ఓవర్ హెడ్ ట్యాంక్‌ను గత సం।।లో ఎన్ని సార్లు శుభ్రపర్చారు. _____

28. పాఠశాల ప్రార్థన సమావేశం నిర్వహించు స్థలం

ఎ. వరండా / కారిడార్ ☐ బి. సమావేశ గది ☐

సి. ఖాళీ స్థలం ☐ డి. ప్రత్యేక స్థలం ☐

29. 1. మధ్యాహ్న భోజనం

ఎ. పాఠశాలలో తయారు చేస్తారు ☐ బి. ఎజెన్సీ వారు బయట తయారు చేసి సరఫరా చేస్తారు ☐

2. పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండితే ప్రత్యేకంగా వంట గది ఉందా? అవును ☐ కాదు ☐

30. భోజనం క్రిమి కీటకాల వలన కలుషితం కాకుండా తీసుకుంటున్న జాగ్రత్తలు

☐

31. పాఠశాలలో విద్యుత్ సదుపాయం ఉందా? అవును ☐ కాదు ☐

ఎ) ఉన్నట్లైతే, ఫ్యాన్లు ఉన్న గదుల సంఖ్య ☐

బి) బల్బులు / ట్యూబ్‌లైట్లు గల గదుల సంఖ్య ☐

32. అందుబాటులో గల ఇతర గదులు మరియు వాటిని వేటికి వినియోగిస్తున్నారో జాబితా రాయండి

☐

33. విద్యార్థులకు అందజేస్తున్న ప్రోత్సహాకాలు _____

ఎ. ఉచిత పాఠ్య పుస్తకాలు అందిస్తున్న విద్యార్థుల సంఖ్య _____

బి. ఉచిత యూనిఫాం అందిస్తున్న విద్యార్థుల సంఖ్య _____

సి. ఉపాకార వేతనాలు పొందుతున్న వారి సంఖ్య _____

డి. ఇతర ప్రోత్సహాకాలకు అర్హత గల విద్యార్థుల సంఖ్య (రాయండి).

_____

కీలక ప్రమాణం Core Standard	వివరణ సూచిక (Descriptor)					
	అందుబాటు (Availability) మరియు తగిన పరిమాణంలో అందుబాటు (adequency)			నాణ్యత మరియు వినియోగత (Quality and Usability)		
పాఠశాల ఆవరణ	స్థాయి -1	స్థాయి -2	స్థాయి -3	స్థాయి -1	స్థాయి -2	స్థాయి -3
	ఖాళీ స్థలం తగినంత లేకుండా, ప్రార్థన సమావేశానికి, తక్కువ స్థలం ఉండడం పాక్షికమైన పక్కా టెంట్‌తో వేసిన భవనం. ప్రహారీగోడ / కంచె లేకపోవడం లేదా ఉన్నప్పటికి అసంపూర్తిగా ఉండడం, ఆవరణలో బడితోట చెట్లు లేకపోవడం	ఖాళీ స్థలం మరియు పాఠశాల భవనం, మరియు ప్రార్థనా సమావేశానికి కొంత మేరకు సౌకర్యవంతంగా ఉండడం, అందరు విద్యార్థులకు సరిపోయినంత లేకపోవడం పక్కా పాఠశాల భవనం, ప్రహారీ గోడ / కంచె ఉండి గేట్ లేకపోవడం ఆవరణలో కొద్ది పాట బడితోట / చెట్లు ఉండడం.	తగినంత ఖాళీ స్థలం మరియు పాఠశాల భవనం విద్యార్థులుస్వేచ్ఛగా ఉండేలా ప్రార్థన సమావేశానికి నిర్దిష్ట స్థలం ఉండడం, ప్రహారీగోడ / కంచెతో పాటు గేటు ఉండి, మొక్కల పెంచడం, నిర్వహణ బాగున్న బడితోట, పచ్చిక బయలు	ఖాళీ స్థలం కేవలం ప్రార్థన సమావేశానికి మాత్రమే ఉపయోగించడం, ఎత్తు పళ్లాలతో కూడిన స్థలం; ఆవరణ అపరిశుభ్రంగా ఉండి, తగిన నిర్వహణ లేక పోవడం; గదుల నేల / గోడలు/ పై కప్పు / తలుపులు / కిటికీలకు భారీ మరమ్మత్తులు అవసరం	ప్రార్థన సమావేశ స్థలం / హాల్‌ను వ్యాయామాలు చేయడానికి, ఇతర కార్యక్రమాలు నిర్వహించడానికి ఉపయోగించడం, స్థలం సమతులంగా ఉండటం; గదుల నేల / గోడలు / పై కప్పు / తలుపులు / కిటికీలకు కొద్ది స్థాయి మరమ్మత్తులు అవసరం; అప్పుడప్పుడు మరమ్మత్తులు చేపట్టడం.	ఖాళీ స్థలం మరియు భవనం పరిశుభ్రంగా ఉంటూ, సరైన రీతిలో నిర్వహణ చేయడం; మరమ్మత్తులు అవసరమైనప్పుడల్లా చేపట్టడం

కీలక ప్రమాణం Core Standard	వివరణ సూచిక (Descriptor)					
	అందుబాటు (Availability) మరియు తగిన పరిమాణంలో అందుబాటు (adequency)			నాణ్యత మరియు వినియోగత (Quality and Usability)		
	స్థాయి -1	స్థాయి -2	స్థాయి -3	స్థాయి -1	స్థాయి -2	స్థాయి -3
ఆటస్థలం, క్రీడా సామగ్రి పరికరాలు	ఆట స్థలం లేకపోవడం; పాఠశాల అప్పుడప్పుడూ ఇతర పాఠశాల ఆట స్థలాన్ని లేదా ఇతర ఖాళీ స్థలాలను ఆట స్థలాలుగా ఉపయోగించడం; క్రీడా సామగ్రి / పరికరాలు పరిమితంగా ఉండడం లేక అసలుకే లేకపోవడం	సరిపోయినంత ఆటస్థలం లేకపోవడం; కొన్ని ఆటలకు ఇతర పాఠశాలల ఆట స్థలాలను సందర్భాను సారంగా ఉపయోగించడం; క్రీడా సామగ్రి పరికరాలు కొన్ని ఆటలకు మాత్రమే అందుబాటులో ఉండడం.	పాఠశాల ఆవరణలో తగినంత విస్తీర్ణంలో ఆట మైదానం ఉండడం; ఆటలకు తగినంత మోతాదులో క్రీడా పరికరాలు / సామగ్రి ఉండడం.	విద్యార్థులు కొన్ని సమయాలలో క్రీడా సామగ్రి అవసరం లేని లేదా కొద్ది పాటి క్రీడా సామగ్రి అవసరమున్న ఆటలు ఆడడం, తగిన మార్గదర్శకత్వం, పర్యవేక్షణ లేకపోవడం	విద్యార్థులు కొన్ని ఆటలకు మాత్రమే క్రీడా మైదానాన్ని బాగా ఉపయోగించడం; క్రీడలు / ఆటలకు ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించడం; క్రీడా మైదానపు కార్యకలపాలను ఎల్లప్పుడు పర్యవేక్షించడం; క్రీడా పరికరాలను అవసరమున్నప్పుడల్లా అందుబాటులో ఉంచుతూ, తగు రీతిలో నిర్వహించడం; అవసరమైనప్పుడు క్రీడా పోటీలను పాఠశాల మైదానంలోను, బయట నిర్వహించడం.	విద్యార్థులు వివిధ క్రీడలు / ఆటలల్లో ఒక ప్రణాళిక బద్ధంగా పాల్గొనడం; క్రీడలకు కోచింగ్ ఇచ్చే సదుపాయం ఉండడం; క్రీడా సామగ్రి యొక్క వివరాలను స్టాక్ రిజిష్టర్లలో నమోదు చేస్తూ, చెడిపోయినప్పుడల్లా, అవసరానుగుణంగా కొత్త వాటిని అందుబాటులో ఉంచడం; ప్రతి ఏడాది పాఠశాల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం.

కీలక ప్రమాణం Core Standard	వివరణ సూచిక (Descriptor)					
	అందుబాటు (Availability) మరియు తగిన పరిమాణంలో అందుబాటు (adequency)			నాణ్యత మరియు వినియోగత (Quality and Usability)		
	స్థాయి -1	స్థాయి -2	స్థాయి -3	స్థాయి -1	స్థాయి -2	స్థాయి -3
విద్యుత్తు మరియు ఎలక్ట్రానిక్ పరికరాలు	విద్యుత్తు సౌకర్యం లేకపోవడం, బ్యాటరీతో వని చేయు రేడియో పరికరాలు ఉండడం	విద్యుత్తు సరఫరా నిరంతరాయంగా లేకపోవడం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినపుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకపోవడం ప్రతి గదిలోను విద్యుత్తు ఫ్యాన్లు ఉండడం టి.వి., రేడియో మొ॥నవి ఎలక్ట్రానిక్ పరికరాలుండడం.	విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడినపుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా జనరేటర్, ఇన్వర్టర్లు ఉండడం, అన్ని గదులలో తగినంత విద్యుత్ కాంతి, ఫ్యాన్లు ఉండడం, మైకు మొ॥ తగిన స్థానంలో అమర్చబడి ఉండడం.	ప్రత్యేక సందర్భాలలో జనరేటర్ / బ్యాటరీ, విద్యుత్తు పరికరాలను కిరాయితో ఉపయోగించడం. లేక ఇతరుల పరికరాలని వినియోగించుకోవడం.	వైరింగ్, స్విచ్ బోర్డులు, పనిచేస్తూ, మెరుగైన స్థితిలో ఉండడం, విద్యుత్ పరికరాలు (ఫ్యాన్లు మొ॥నవి)ను సమయాను సారం సర్వీసింగ్ చేయించడం.	విద్యుత్ షార్టు సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించకుండా మినియేచర్ సర్క్యూట్ బ్రేకర్ (ఎమ్‌సిబి) స్విచ్‌లు ఉండడం, అన్ని విద్యుత్తు, ఎలక్ట్రానిక్ పరికరాలను ఎల్లప్పుడు చెక్ చేస్తూ, నిర్వహిస్తూ పనిచేసే, స్థితిలో ఉంచడం.

కీలక ప్రమాణం Core Standard	వివరణ సూచిక (Descriptor)					
	అందుబాటు (Availability) మరియు తగిన పరిమాణంలో అందుబాటు (adequency)			నాణ్యత మరియు వినియోగత (Quality and Usability)		
	స్థాయి -1	స్థాయి -2	స్థాయి -3	స్థాయి -1	స్థాయి -2	స్థాయి -3
గ్రంథాలయం	సరిపడా పుస్తకాలు లేకపోవడం. లైబ్రరీ గది / చదివే స్థలం లేకపోవడం.	సరిపోను సంఖ్యలో పుస్తకాలు, మ్యాగజీన్లు, వార్తాపత్రికలు కలిగి యుండి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం. లైబ్రరీ గది /చదివే స్థలం కలిగి యుండి ఇ-బుక్స్ డిజిటలైజడ్ మెటీరియల్ లేకపోవడం.	ఎక్కువ సంఖ్యలో పుస్తకాలు, పీరియాడికల్స్ మ్యాగజీన్లు ఉన్నాయి. గ్రంథాలయ కొరకు ప్రత్యేక గది చదివే స్థలం ఉంది ఇ-బుక్స్, డిజిటలైట్ మెటీరియల్ ఉండటం.	• పుస్తకాలు జాబితాల్లో అమర్చబడి లేకపోవడం. • టైం టేబుల్‌లో సమయం కేటాయించబడకపోవడం. • పుస్తకాలను ఇంట్లో చదవడానికి ఇవ్వకపోవడం.	పుస్తకాలు జాబితాల్లో, క్రమపద్ధతిలో షెల్ఫులో అమర్చబడి, నిత్యం ఉపయోగించడం. ఇ-బుక్స్, డిజిటలైజ్‌డ్ మెటీరియల్ లైబ్రరీతో అందుబాటులో ఉండటం. విద్యార్థుల, ఉపాధ్యాయుల అవసరాల దృష్ట్యా, ఎప్పటికప్పుడు కొత్త పుస్తకాలు సమకూర్చుకోవడం.	పుస్తకాలు జాబితాల్లో అమర్చి, క్రమానుగతంగా ఇప్పుడు ఇష్యూ చేయడం. టైంటేబుల్‌లో లైబ్రరీ పీరియడ్ కేటాయించబడి యుండడం. వనరులు ఉన్నప్పుడు కొత్త పుస్తకాలు కొనుగోలు చేయడం.

కీలక ప్రమాణం Core Standard	వివరణ సూచిక (Descriptor)					
	అందుబాటు (Availability) మరియు తగిన పరిమాణంలో అందుబాటు (adequency)			నాణ్యత మరియు వినియోగత (Quality and Usability)		
	స్థాయి -1	స్థాయి -2	స్థాయి -3	స్థాయి -1	స్థాయి -2	స్థాయి -3
ప్రయోగశాల	ప్రత్యేకమైన ప్రయోగశాల లేక పోవడం; పరికరాలు ప్రయోగశాల సామగ్రిని ఒక స్థలంలో ఉంచుతారు.	ప్రయోగ ప్రదర్శనకు అవసరమైన ప్రాథమిక పరికరాలు ఉండడం; విజ్ఞానశాస్త్రం, గణిత విషయాలకు ఉమ్మడి ప్రయోగశాల ఉండడం, (ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయి తరగతులకు)	నిబంధనల కనుగుణంగా అన్ని రకాల ప్రయోగశాలలుంటూ, వాటిలో అవసరమైన అన్ని రకాల పదార్థాలు, పరికరాలుండడం, నిరంతర నీటి విద్యుత్తు సౌకర్యం ఉండడం.	ఉపాధ్యాయుడు కొన్ని ప్రయోగాలను తరగతి గదిలో ప్రదర్శిస్తాడు. విద్యార్థులు ఎప్పుడో ఒకసారి ప్రయోగాలు చేయడానికి అవకాశం ఉండడం.	ఉపాధ్యాయుడు సిలబస్‌లో పేర్కొన్న మేరకు ప్రయోగాలు ప్రదర్శించడం ద్వారా విద్యార్థులకు ప్రయోగాలను చూపడం, విద్యార్థులు కొన్ని సార్లు స్వయంగా ప్రయోగాలు చేయడానికి ప్రయోగశాలలో అవకాశము ఉండడం; ప్రయోగశాలలో తగిన రక్షణాత్మక అవకాశాలు ఉండడం.	ప్రతి విద్యార్థి తన తరగతికి నిర్దేశించిన ప్రయోగాలను చేయడానికి అవకాశం ఉండడం; ఉపాధ్యాయుడు తరగతిలో బోధిస్తున్న అంశానికి సంబంధించిన ప్రయోగాలను, పాఠ్యాంశ బోధనతో పాటు నిర్వహించడం.

కీలక ప్రమాణం Core Standard	వివరణ సూచిక (Descriptor)					
	అందుబాటు (Availability) మరియు తగిన పరిమాణంలో అందుబాటు (adequency)			నాణ్యత మరియు వినియోగత (Quality and Usability)		
	స్థాయి -1	స్థాయి -2	స్థాయి -3	స్థాయి -1	స్థాయి -2	స్థాయి -3
కంప్యూటర్	పాఠశాలలో బోధనాభ్యసన ప్రక్రియకు కంప్యూటర్‌ను ఉపయోగించకపోవడం, డిజిటల్ అభ్యసన సామగ్రి లేకపోవడం.	పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు కొన్ని కంప్యూటర్లు మాత్రమే ఉపయోగించుటకు అవకాశం ఉండడం; కొన్ని సాఫ్ట్‌వేర్, డిజిటల్ బోధనాభ్యసన సామగ్రి ఉండడం, ఇంటర్నెట్ సదుపాయం లేకపోవడం	తగినన్ని కంప్యూటర్లతో ప్రత్యేకంగా కంప్యూటర్ గది ఉంటూ, ఇంటర్నెట్ సదుపాయం కలిగి ఉండడం, ఆధునిక సాంకేతికతతో కూడిన డిజిటల్ బోధనాభ్యసన సామగ్రి మరియు సాఫ్ట్‌వేర్ ఉండడం.	ఉపాధ్యాయులు, విద్యార్థులకు కంప్యూటర్లను ఉపయోగించడానికి అవకాశం లేకపోవడం.	ఉపాధ్యాయులు వివిధ తరగతులు, విషయాల బోధనకు కంప్యూటర్లు, డిజిటల్ సామగ్రిని సరైన రీతిలో ఉపయోగించడం, విద్యార్థులకు సందర్భం వచ్చినప్పుడు ఒక్కోసారి కంప్యూటర్లు ఉపయోగించడం.	ఉపాధ్యాయులు తమ పాఠ్యపథకం, దానిని తరగతిలో అమలు చేయడంలో సాంకేతికతను (డిజిటల్ సామగ్రి, కంప్యూటర్) మిళితం చేసి ఉపయోగించడం, విద్యార్థుల మదింపులో కంప్యూటర్లు వినియోగించడం, ప్రతి విద్యార్థి కంప్యూటర్‌ను ఉపయోగించడానికి అవకాశం ఉండడం.

కీలక ప్రమాణం Core Standard	వివరణ సూచిక (Descriptor)					
	అందుబాటు (Availability) మరియు తగిన పరిమాణంలో అందుబాటు (adequency)			నాణ్యత మరియు వినియోగత (Quality and Usability)		
	స్థాయి -1	స్థాయి -2	స్థాయి -3	స్థాయి -1	స్థాయి -2	స్థాయి -3
ర్యాంపు	ర్యాంపు లేదు	ర్యాంపు ఉంది కానీ నిర్దేశించిన ప్రమాణాల మేరకు లేదు	ర్యాంపు రెయిలింగ్‌తో నహా ఉండడం, జారిపడకుండా ఉండే నడవడానికి వీలైన ఉపరితలం ఉంటూ వాలు మరియు ఎత్తు ప్రమాణాల మేరకు ఉండడం.	శారీరక అంగవైకల్యం గల విద్యార్థులకు ర్యాంపు సౌకర్యం లేకపోవడం	శారీరక అంగవైకల్యం గల విద్యార్థులు ఇతరుల నహాయంతో ర్యాంప్ ఉపయోగించుకోగలగడం.	శారీరక అంగవైకల్యం గల వారికి ర్యాంపు సౌకర్యం కలిగి ఉండి, ఇతరుల సహాయం అవసరం లేకుండా ర్యాంపును ఉపయోగించగలగడం.
మధ్యాహ్న భోజనం వంట గది, వంట పాత్రలు, (పాఠశాల ఆవరణలో వంట చేస్తున్నట్లైతే)	వంట చేయడానికి ప్రత్యేకంగా వంట గది లేకపోవడం, వంట గదికి తాత్కాలిక ఏర్పాట్లు ఉండడం, వంట పాత్రలు సరైనన్ని లేకపోవడం, భోజనం చేయడానికి విద్యార్థులకు ఒక నిర్దిష్టమైన స్థలం లేకపోవడం	వంట గది తగినంత స్థలం లేని ప్రత్యేక గది చేయడానికి స్థలం వంట సామగ్రి తగిన పరిమాణంలో తగిన సంఖ్యలో ఉండడం; విద్యార్థులు భోజనం చేయడానికి నిర్దిష్టమైన స్థలం ఉన్నప్పటికీ, తగినంత స్థలం లేకపోవడం.	వంట చేయడానికి, వంట పాత్రలు ఉంచడానికి తగినంత విశాలమైన వంట గది ఉండడం; భోజనం చేయడానికి విద్యార్థులకు తగినంత స్థలం నిర్దిష్టంగా ఉండడం.	వంట చేయునపుడు పాత్రలపై మూతలు ఉంచడం, వండిన పదార్థాలపై మూతలు ఉంచడంలో తగిన శ్రద్ధ తీసుకోకపోవడం. భోజనం చేయు స్థలం అశుభ్రంగా ఉండడం.	వంట పాత్రలు శుభ్రంగా ఉంటూ, వంట చేయునపుడు, చేసిన తర్వాత ఆహారపదార్థాలపై మూతలు ఉంచడం, విద్యార్థులు భోజనం చేయు స్థలం శుభ్రంగా ఉండడం.	వంట చేసిన ప్రతిసారి పాత్రలను, వంట గదిని శుభ్రం చేయడం, వంట మనిషి వంట చేయునపుడు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం; విద్యార్థులు భోజనం చేయడానికి ప్రత్యేకమైన సీటింగ్ ఏర్పాట్లు ఉండడం, నిర్దేశించబడిన ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా మధ్యాహ్న భోజన నిర్వహణను పర్యవేక్షించడం.

కీలక ప్రమాణం Core Standard	వివరణ సూచిక (Descriptor)					
	అందుబాటు (Availability) మరియు తగిన పరిమాణంలో అందుబాటు (adequency)			నాణ్యత మరియు వినియోగత (Quality and Usability)		
	స్థాయి -1	స్థాయి -2	స్థాయి -3	స్థాయి -1	స్థాయి -2	స్థాయి -3
త్రాగునీరు	త్రాగు నీటి సౌకర్యం ఉంది కానీ సరఫరా సరిపోయినంత లేకపోవడం	త్రాగు నీటి సౌకర్యం నిరంతరాయంగా ఉంటూ, సరిపోయినంత సరఫరా ఉండడం; భూగర్భ జలవనరులైతే వాటిని శుద్ధి చేయటానికి తగిన ఏర్పాట్లు ఉండడం.	పరిశుభ్రమైన త్రాగు నీటి సౌకర్యం నిరంతరాయంగా ఉండడం, నీటి నిర్వహణ, శుద్ధి చేయడానికి అవసరమైన సందర్భాలలో నూతన సాంకేతిక పద్ధతులను, యంత్రాలను ఉపయోగించడం.	నాణ్యతను పరిశీలించకుండానే ఇతర వనరుల నుండి సరఫరా చేయబడిన త్రాగు నీటిని ఉపయోగించడం.	అవసరమైతే త్రాగు నీటిని శుద్ధి చేయడం; నీటిని నిలువ చేయు ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం.	పాఠశాలలో శుద్ధమైన త్రాగు నీటి వసతిని నిరంతరాయంగా కల్పించడం; త్రాగు నీటి సదుపాయం గల స్థల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం.
చేతులు, కడుక్కునే సదుపాయం	తగినంత నీటి సరఫరా లేకపోవడం, చేతులు కడుక్కోవడానికి తగినన్ని (నల్లాలు) లేదా ఇతర ఏర్పాట్లు లేకపోవడం, సబ్బు అందుబాటు లేకపోవడం.	తగినంత నీటి సరఫరా ఉన్నప్పటికీ, చేతులు శుభ్రం చేయడానికి తగినన్ని (నల్లాలు) లేదా ఇతర ఏర్పాట్లు లేకపోవడం; సరిపడునన్ని సబ్బులు అందుబాటులో లేకపోవడం.	తగినంత నీటి సరఫరా, నిరంతరాయంగా ఉండడం; చేతులు శుభ్రం చేసుకోవడానికి తగినన్ని నల్లాలు లేదా ఇతర ఏర్పాట్లు ఉండడం; సరిపడునన్ని సబ్బులు, నిరంతరాయంగా అందుబాటులో ఉండడం.	చేతులు శుభ్రం చేయు స్థానాలు / నీళ్లు నిలువ చేయు డబ్బాలు మొ॥ వాటిని అప్పుడుప్పుడూ శుభ్రం చేయడం, నిర్వహించడం; ఉపాధ్యాయులు ఎప్పుడో ఒకసారి విద్యార్థులకు చేతులు శుభ్రం చేయవలసిన ప్రాముఖ్యతను వివరించడం; విద్యార్థులు చేతులను అరుదుగా శుభ్రం చేయడం లేక సబ్బు లేకుండా శుభ్రం చేయడం.	చేతులు శుభ్రం చేయు స్థానాలు / నీళ్లు నిలువ చేయు డబ్బాలు మొ॥ తరచుగా శుభ్రపరుస్తూ, సరైన నిర్వహణ కలిగి ఉండడం, ఉపాధ్యాయులు ప్రార్థన సమావేశంలో చేతులు శుభ్రం చేసుకోవలసిన ఆవశ్యకతను వివరించడం, చేతులు శుభ్రం చేయడాన్ని అప్పుడప్పుడు పర్యవేక్షించడం.	చేతులు శుభ్రం చేయు స్థానాల ప్రతిరోజు శుభ్రం చేయడం; చేతులు శుభ్రం చేయడం పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలను పోస్టర్లు, నినాదాలు పాటల ద్వారా నిర్వహించడం; చేతులు శుభ్రం చేయవలసిన ఆవశ్యకతను వివిధ సందర్భాలలో కార్యక్రమాలలో వివరిస్తూ శుభ్రతను ఒక అలవాటుగా చేయడం, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతను తరచుగా పర్యవేక్షించడం.

కీలక ప్రమాణం	వివరణ సూచిక					
	అందుబాటు మరియు సరిపడు			నాణ్యత మరియు వినియోగత		
	స్థాయి -1	స్థాయి -2	స్థాయి -3	స్థాయి -1	స్థాయి -2	స్థాయి -3
మరుగుదొడ్లు	మరుగుదొడ్లు అసలే లేకపోవడం లేదా తగినన్ని లేకపోవడం, బాలురు బాలికలు, సిడబ్ల్యూఎన్ఎన్ పిల్లలకు ప్రత్యేక మరుగుదొడ్లు లేకపోవడం	బాల బాలికలకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు ఉండడం; నిబంధనల మేరకు తగినని మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడం	బాల బాలికలకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు, మూత్రశాలలు తగినన్ని ఉండడం, సిడబ్ల్యూఎస్ఎన్ పిల్లలకు అనువైన ప్రత్యేక మరుగుదొడ్లు ఉండడం.	మరుగుదొడ్లు దయనీయ స్థితిలో ఉండి, అరుదుగా శుభ్రం చేయడం, మరుగుదొడ్లు శుభ్రం చేయడానికి తగినంత నీరు అందుబాటులో లేకపోవడం.	మరుగుదొడ్లు ఉపయోగంలో ఉండి రోజుకొక్క సారైనా శుభ్రం చేయడం; మరుగుదొడ్లు శుభ్రం చేయడానికి, ఫ్లషింగ్ చేయడానికి కొంత సమయం మాత్రమే నీరు అందుబాటులో ఉండడం, మరుగుదొడ్ల నిర్వహణ అప్పుడప్పుడూ చేపట్టడం	మరుగుదొడ్లన్నీ ఉపయోగంలో ఉంటూ, ఎల్లప్పుడూ దానిని తగిన విధంగా నిర్వహించడం, మరుగుదొడ్లను నిరంతరంగా శుభ్రం చేయడం, మరుగుదొడ్లు శుభ్రం చేయడానికి, ఫ్లషింగ్ చేయడానికి నిరంతరంగా నీటి లభ్యత ఉండడం; పాఠశాల పారిశుధ్యం మరుగుదొడ్ల పరిశుభ్రతను సరైన రీతిలో నిర్వహించడం

పాఠశాల అభివృద్ధి

Sources of Evidence

